సూర్య
నేటి దినపత్రిక
18వ వసంతంలోకి
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
ఆదివారం 9 ఫిబ్రవరి 2025
పేజీలు 8

## 4వ తరగతి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి



8 లో

### విద్యార్థి బంగారు భవితకు...

# ప్రాథమిక విద్యే పునాది





- పాఠశాల విద్యలో 1, 2తరగతులు చాలా కీలకం
- ప్రశ్నించి తెలుసుకునే ఆహ్లాదకర వాతావరణాన్ని ఉపాధ్యాయులు పెంపొందించాలి
- ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్ :** పాఠశాల విద్యలో 1, 2 తరగతులు చాలా కీలకమైనవని.. విద్యార్థి బంగారు భవితకు ప్రాథమిక విద్యే పునాదని, దీన్ని దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయులు.. చిన్నారులకు సమగ్ర నైపుణ్యాలను అందించాలని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ అన్నారు. ప్రాథమిక విద్యను బలోపేతం చేయడంలో భాగంగా విద్యాశాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నగరంలోని మేరీస్ స్టెల్లా కాలేజీలో జరుగుతున్న ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్) శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ లక్ష్మీశ పరిశీలించారు. 5వ బ్యాచ్‌గా 418 మంది ఉపాధ్యాయులకు ఈ నెల 3న శిక్షణ ప్రారంభం కాగా శనివారం చివరిరోజు కార్యక్రమానికి కలెక్టర్ హాజరై ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఉపాధ్యాయులే చిన్నారులకు రోల్ మోడల్స్ అని.. విద్యా నైపుణ్యాలతో పాటు ఉన్నత విలువలు, సత్ప్రవర్తన, క్రమశిక్షణనూ పెంపొందించేలా, ఎలాంటి భయం లేకుండా సందేహాలపై ప్రశ్నలు అడిగి, నివృత్తి చేసుకు నేలా తరగతి గదిలో ఆహ్లాదకర వాతావరణాన్ని ఏర్పరచాలన్నారు. పేదరికం అడ్డంకులను మిగతా 2లో

## చెవిటికల్లు వెళ్లే రోడ్డుకు మోక్షం ఎప్పుడు?



**కంచికచర్ల, ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్ :** కంచికచర్ల నుండి చెవిటికల్లు వెళ్లే ఆర్ అండ్ బీ రోడ్డు అధ్వానంగా తయారై ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారింది. గత ఏడాది సెప్టెంబర్‌లో కురిసిన భారీ వర్షాలకు వరదలకు పూర్తిగా దెబ్బతిన్నది. అంతేగాక చెవిటికలు ఇసుక ర్యాంపు నుండి 50 టన్నులకు పైగా లోడుతో వస్తున్న వాహనాలు వలన కూడా రోడ్డు గుంటలు పడి ద్విచక్ర వాహనాలు సైతం నడవడానికి వీలు లేకుండా తయారైంది. చెవిటికలు వెళ్లే రహదారి పక్కన ఉన్న నీళ్లు ట్యాంకు నుండి మొగులూరు వెళ్లే రోడ్డు గత దశాబ్ద కాలంగా పట్టించుకునే నాథుడు లేక, రాళ్లు లేచిపోయి పాదచారులు సైతం నడవడానికి వీలు లేకుండా తయారైంది.మొత్తం మెటల్ బయటకు వచ్చి రోడ్డంతా రాళ్లమయంగా మారి ప్రయాణికులకు ఇక్కట్లు కలుగుతున్నాయి. దీనివలన ఈ మార్గంలో మొగులూరు, మున్నలూరు వెళ్లడానికి మార్గం లేకుండా పోయింది. మొగులూరు గ్రామం లో ఉన్న ఉన్నత పాఠశాలను లారస్ కంపెనీ వాళ్లు పూర్తి మరమ్మత్తులు చేపట్టి నూతన భవనాలను నిర్మించారు. వీటిని ప్రారంభించడానికి రాష్ట్ర విద్య,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ గత నెల నాలుగున రావలసి ఉండగా ఆరుకు వాయిదా పడింది. మిగతా 2లో...



## పెద్ద తిరునాళ్ల సందర్భంగా తిరుపతమ్మ తల్లిని దర్శించుకున్న సీపీ

**పెనుగంచిప్రోలు, మేజర్ న్యూస్ :** పెనుగంచిప్రోలు గ్రామంలోని వేంచేసియున్న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి కళ్యాణం- పెద్ద తిరునాళ్ల సందర్భంగా శనివారం నగర పోలీస్ కమిషనర్ ఎస్. వి. రాజశేఖర బాబు దంపతులు అన్వాయితీ ప్రకారం అమ్మవారికి పట్టు వస్త్రాల సమర్పించి దర్శనం చేసుకున్నారు. అనంతరం ఈనెల 11 నుంచి 15వ తేదీ వరకు పెద్ద తిరునాళ్ల సందర్భంగా పెనుగంచిప్రోలు శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి టెంపుల్, టెంపుల్ పరిసర ప్రాంతాలలో ఏర్పాటు చేయు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం బందోబస్తు ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు

2

(మొదటిపేజీ తరువాయి)

## విద్యార్థి బంగారు భవితకు ప్రాథమిక విద్యే పునాది




తొలగించుకుంటూ బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగిన మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని చిన్నారులు రోజువారీ అభ్యసన కార్యక్రమాల్లో కొత్త ఉత్సాహంతో పాల్గొనేలా చూడాలని సూచించారు. మూడో తరగతి పూర్తి చేసే నాటికి నిర్దిష్ట స్థాయిలో చిన్నారులు చదవడం, రాయడం, గణిత సామర్థ్యాలను పెంపొందింపజేయాలనే ప్రధాన లక్ష్యంతో అత్యున్నత ప్రమాణాలతో ఉపాధ్యాయులకు శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ఆరంభ దశలో చిన్నారుల సమగ్రాభివృద్ధికి దోహదం చేసే తరగతిగది ప్రణాళికల రూపకల్పనకు ఈ శిక్షణ ఉపయోగపడుతుందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. ఈ కార్యక్రమంలో డీఈవో యూవీ సుబ్బారావు, సమగ్రశిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ జి.మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## చెవిటికల్లు వెళ్లే రోడ్డుకు మోక్షం ఎప్పుడు?



అయినప్పటికీ ఈ రోడ్డు గుంతలు గుంతల మయంగా మారడంతో కార్లు వెళ్లే పరిస్థితి లేక ఈ కార్యక్రమం కాస్త వాయిదా పడింది. సంక్రాంతి నాటికి గ్రామాలకు వెళ్లే ఆర్ అండ్ బి రోడ్లను పంచాయతీరాజ్ రోడ్లను అందంగా తీర్చి దిద్దుతామన్న ప్రభుత్వం వారు పట్టించుకోకపోగా కనీసం మరమ్మత్తులు కూడా చేయకపోవడం శోచనీయం.రాష్ట్ర ప్రభుత్వం పల్లె పండుగ పేరుతో మరమ్మత్తులు కొన్నిచోట్ల చేపట్టగా ఈ రోడ్డు మాత్రం మరమ్మతులకు కూడా నోచుకోకపోవడం ఈ ప్రాంత వాసుల దౌర్భాగ్యం అని పలువురు వాపోతున్నారు.దీంతో రాష్ట్ర మంత్రి పర్యటన కార్యక్రమము రద్దయింది. ఆలస్యంగా మేల్కొన్న ఆర్ అండ్ బి శాఖ గత రెండు రోజులుగా చెవిటికల్లు వెళ్లే రోడ్డుకు గుంతలు తవ్వి మెటల్ ను పరుస్తున్నారు. పూర్తిస్థాయిలో ఈ రోడ్డు మరమ్మత్తు పూర్తి అయితేనే కానీ మొగులూరు హైస్కూలు ప్రారంభోత్సవానికి నారా లోకేష్ వచ్చే అవకాశం లేదు. అందుకే అధికారులు ఆగమేఘాల మీద మరమ్మతులు చేపట్టారు కానీ సుమారు రెండు కిలోమీటర్లు మాత్రం రోడ్డు మరమ్మతులు చేసి ఆపేశారు. ఇప్పటికైనా అధికారులు ఈ రోడ్డు పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేయాలని కృష్ణానది పరివాహక ప్రాంత గ్రామాల రైతులు, ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## ఎమ్ఎస్సి రుణాలపై గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించండి



**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఎమ్ ఎస్ ఎమ్ ఇ ద్వారా లబ్ధి పొందే రుణాల పథకాలను గ్రామీణ ప్రజలకు సైతం వాటి రుణాలు పొంది పారిశ్రామిక రంగంలో రాణించాలని ప్రతిఒక్కరికి అర్థమయ్యే విధంగా పథకాల గురించి అవగాహన సదస్సులు నిర్వహించాలని కేంద్ర మంత్రి జితిన్ రామ్ మాంఝీని ఢిల్లీలో కలిసి కోరినట్లు హిందుస్థానీ ఆవామ్ మోర్చా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు దాసరి సువర్ణ రాజు తెలిపారు. అదేవిధంగా రెండు రాష్ట్రాలకు కలిపి ఒకే జాయింట్ డైరెక్టర్ ఉన్నారని, ఆంధ్రప్రదేశ్ కు జాయింట్ డైరెక్టర్ ని నియమించాలని కోరారు. ముఖ్యంగా పాలనా సౌలభ్యం కొరకు విజయవాడ, తిరుపతిలో అదనంగా ఆఫీస్ లను నియమించాలని విన్నవించినట్లు తెలిపారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి త్వరలోనే అన్ని పరిష్కారిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో హిందుస్తానీ అవామ్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొలిమి రఫీఖ, సౌత్ ఆర్గనైజర్ వినోద్, టీడీపీ నాయకులు బోనమల ఖాదర్ వాలి పాల్గొన్నారు.

# పెద్ద తిరునాళ్ల సందర్భంగా తిరుపతమ్మ తల్లిని దర్శించుకున్న సీపీ





(మొదటిపేజీ తరువాయి)

సలహాలు అందించారు. అనంతరం ఏరియా మొత్తాన్ని డ్రోన్ కెమెరా ద్వారా పరిశీలించారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమిషనర్ ఎస్. వి. రాజశేఖర బాబు మాట్లాడుతూ ఈ నెల 11 నుంచి 15 తేదీ వరకు శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి ఉత్సవాలను పురస్కరించుకొని నగరం నుండే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసే అవకాశం ఉన్న నేపథ్యంలో భక్తులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సంబంధిత శాఖలను సమన్వయం చేసుకుంటూ నలుగురు ఏసీపీలు, 13 మంది ఇన్స్పెక్టర్లు, 30 మంది ఎస్ఐలతో మొత్తం 500 మంది సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమిషనర్ ఎస్. వి.రాజశేఖర బాబుతో పాటు, ఏసీపీ ఏ బి జి తిలక్, టెంపుల్ అధికారులు, ఇన్స్పెక్టర్లు పి వెంకటేశ్వర్లు, డి చవాన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గుణదల మేరీ మాత ఉత్సవాలు సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు



విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ : రేపటినుండి మూడు రోజులపాటు విజయవాడ నగరంలో అత్యంత వైభవంగా జరగనున్న గుణదల మేరీమాత ఉత్సవాలకు పోలీస్ కమిషనర్ ఎస్ వి రాజశేఖర బాబు ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేశారు. ఈ నేపథ్యంలో గుణదల మేరీ మాత టెంపుల్, పరిసర ప్రాంతాల్లో శాంతిభద్రతలపరంగా, ట్రాఫిక్ పరంగా ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 17 మంది డీఏసీపీలు, 44 మంది ఇన్స్పెక్టరలతో కలిపి సుమారు 1050 మంది సిబ్బందితో పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో ఈరోజు నగర పోలీస్ కమిషనర్ ఎస్ వి రాజశేఖర బాబు ఆదేశాల మేరకు డిసిపి గౌతమి షాలి గుణదల సమీపంలోని బిషప్ గ్రాసిస్ స్కూల్ గ్రౌండ్ క్లాసిక్ స్కూల్ గ్రౌండ్ నందు బందోబస్తు నిమిత్తం వచ్చిన అధికారులకు, సిబ్బందికి



తగు సూచనలు చేస్తూ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ...... రేపటినుండి నుంచి నగరంలో గుణదల మేరీమాత ఉత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమవుతాయి. ఈ నేపథ్యంలో అన్ని శాఖలను సమన్వయం చేసుకుని పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు ఏర్పాటు చేయడం జరిగింది. ఈసారి పోలీస్ కమిషనర్ ప్రత్యేకంగా మేరీ మాత టెంపుల్, పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు డ్రోన్లతో ఆధునిక సాంకేతికను ఉపయోగించుకుని పకడ్బందీగా భద్రత ఏర్పాట్లు చేయడం జరిగింది. పెద్ద ఎత్తున భక్తులు రానున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎంతో అప్రమత్తంగా బందోబస్తు విధులు నిర్వహించాలని, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎప్పటికప్పుడు క్రింది సిబ్బందికి సూచనలిస్తూ విధులు నిర్వహించాలని, ప్రతి ఒక్కరితో నడుచుకుంటూ వారికి ఎలాంటి సౌకర్యం కలుగకుండా అవసరమైన సహాయ సహకారాలు అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిపి గౌతమి షాలి, ట్రైనీ ఐపీఎస్ మనిషా, ఏడీసీపీలు ఏసీపీలు ఇన్స్పెక్టర్లు, ఎస్. ఐ. లు, సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎన్నికల్లో ఆలపాటికి భారీ మెజారిటీ సాధించాలి



**గన్నవరం, ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్ :** ఏపీ అభివృద్ధి పూర్తి స్థాయిలో జరగాలంటే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఘన విజయం సాధించాలని గన్నవరం నియోజకవర్గ టిడిపి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పర్యవేక్షకులు కోటా వీరబాబు పేర్కొన్నారు. ఉమ్మడి కృష్ణ-గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయాన్ని కాంక్షిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాల మేరకు విజయవాడ రూరల్ మండల పాత తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పోలింగ్ బూత్ ఇన్చార్జిలు, ఎన్డీఏ కూటమి ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గన్నవరం నియోజకవర్గ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల పర్యవేక్షకులు, నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు చైర్మన్ కోట వీరబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో పూర్తిస్థాయి అభివృద్ధి జరగాలన్న, పూర్వ వైభవం రావాలన్న కూటమి అభ్యర్థి అలపాటి రాజేంద్రప్రసాద్ ఘనవిజయం సాధించాల్సిన అవసరం ఉందన్నారు. ఏడు నెలల క్రితం ఎంత ఉత్సాహంగా ఓటు హక్కు వినియోగించుకున్నారో పట్టబద్దులు ఎన్నికల్లో కూడా అత్యధికలు ఓటింగ్ లో పాల్గొని ఆలపాటికి గన్నవరం నియోజకవర్గంలో మంచి మెజారిటీ సాధించి శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావుకు మరింత బలాన్ని ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర టిడిపి వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి గూడవల్లి నరసింహారావు (నరసయ్య), జనసేన పార్టీ విజయవాడ రూరల్ మండలం అధ్యక్షులు పొదిలి దుర్గారావు, కృష్ణాజిల్లా అంగన్వాడి, డ్వాక్రా విభాగం అధ్యక్షురాలు పొదిలి లలిత, విజయవాడ రూరల్ మండలం తెలుగు మహిళా అధ్యక్షురాలు నెక్కంటి శ్రీదేవి తదితరులు ప్రసంగించి ఆలపాటి విజయానికి క్షేత్ర క్షేత్రస్థాయిలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కోనేరు పెద్దబాబు, ప్రసాదంపాడు గ్రామ టిడిపి ప్రముఖులు బొప్పన హరికృష్ణ, రామవరప్పాడు గ్రామ టిడిపి ప్రముఖులు కొల్లా ఆనంద్, నిడమానూరు గ్రామ టిడిపి అధ్యక్షులు బండి వెంకటరావు, గన్నవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పరుచూరి నరేష్, పోలింగ్ బూత్ ఇన్చార్జులు దాసరి మహేష్, ఏ ఎస్ ఎస్ ఎన్ రాజు, గండికోట సీతయ్య, నూతి రామకృష్ణ, దాసరి గోకుల్ సాయి, సిహెచ్ సునీల్, దాసరి శ్వేత, జొన్నలగడ్డ మంగపతి, సాంగ సంతోష్, వసంత్, టిడిపి, జనసేన, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తేనెటీగల పెంపకంతో అధిక లాభాలు




**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** తేనెటీగల పెంపకం ఉపాధితో పాటు అధిక లాభాలు ఆర్జించవచ్చునని కె వి ఐ సి అసిస్టెంట్ డైరెక్టర్ మూర్తి సూచించారు. స్థానిక రెండవ వార్డ్ లోని మానేపల్లి భవనంలో తేనెటీగల పెంపకంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మూర్తి మాట్లాడుతూ ఒక్కొక్క గ్రూప్ కి 20 మంది చొప్పున 10 రోజులపాటు శిక్షణ ఇవ్వటం జరుగుతుందని ముఖ్యంగా మహిళలు ఓర్పుగా పనిచేస్తారని అందువల్ల మహిళలను ఈ శిక్షణకు ఎంపిక చేసి తేనెటీగల పెంపకంలో మెలకువలను నేర్పడం జరుగుతుందన్నారు. ఒక్కొక్కరికి పది పెట్టెలు చొప్పున అందజేయడం జరుగుతుందని వాటి ద్వారా ఆదాయం పొందవచ్చును అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నిరుద్యోగులైన మహిళలు గాని లేదా తేనెటీగల పెంపకం పై ఆసక్తి ఉన్నవారు శిక్షణ తీసుకొని సర్టిఫికెట్ పొంది ప్రభుత్వం ద్వారా సబ్సిడీ లోన్లు పొందవచ్చునని సూచించారు కార్యక్రమంలో పాల్గొన్న కె వి ఐ సి ఎగ్జిక్యూటివ్ టీవీ రావు మాట్లాడుతూ ఐరోపా తేనెటీగలను అందజేయడం జరుగుతుందని అవి ఎక్కువ తేనె ఉత్పత్తి చేస్తాయన్నారు. ఒక్కొక్క బాక్స్ నుండి సంవత్సరానికి 5 నుండి 13 కేజీల తేనెను ఉత్పత్తి చేస్తాయని మొత్తం మీద 30 నుండి 40 కేజీల తేనె ఉత్పత్తి చేసుకోవచ్చునన్నారు ఇందు కావలసిన మాస్క్ స్మోకర్ 5000 విలువచేసే పరికరాలను అందజేయడం జరుగుతుందన్నారు అందువల్ల ప్రతి ఒక్కరూ శిక్షణ పొంది తేనె పరిశ్రమ లో భాగస్వాములు కావాల్సిందిగా సూచించారు కార్యక్రమంలో సప్తగిరి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ కే వినయ్ గ్రామ కార్యదర్శి బి అనిత పాల్గొనగా మహిళా సొసైటీ తరపున మద్దాల కోటేశ్వరమ్మ కే గోవర్ధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.



## రాజకీయాలకు అతీతంగా సీఎం సహాయనిధి

**నందిగామ, ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్:**రాజకీయాలకు అతీ తంగా సీఎం సహాయనిధి ద్వారా పేద వర్గాలను ఆదుకుంటున్న ప్రభుత్వం తమదని స్థానిక ఎమ్మెల్యే, ఏపీ విప్ తంగిరాల సౌమ్య పేర్కొన్నారు.నందిగామ పట్టణం కాకాని నగర్ కార్యాలయంలో శనివారం నందిగామ నియోజకవర్గంలోని 42 మందికి సీఎం సహాయ నిధి ద్వారా రూ.38 లక్షల 98 వేల 135 రూపాయల చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు.వైద్య సహాయం కోసం సీఎం చంద్రబాబు అందించిన నిధులు తమకు అందేలా కృషి చేసిన ఎమ్మెల్యేకి బాధితులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ... వైద్య పరంగా అధికంగా ఖర్చులు పెట్టుకొనే వారికి సీఎంఆర్ఎఫ్ ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు. పార్టీలకతీతంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న కూటమి నాయకులు పాల్గొన్నారు.

## కోళ్ళు ఆకస్మిక మరణాలపై వీడియో కాన్ఫరెన్స్.

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** పెరటి కోళ్లు, ఫారం కోళ్లు ఆకస్మిక మరణాలపై జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ చిన్న నరసింహారావు శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్ లో జిల్లాలోని క్షేత్రస్థాయి అధికారులైన సహాయ సంచాలకులు, ఉపసంచాలకులు పశు వైద్య అధికారులను ఉద్దేశించి కోళ్లు, ఫారం కోళ్ళు ఆకస్మిక మరణాల విషయంలో రైతులు సాధారణంగా తీసుకునే జాగ్రత్తలతో పాటు అదనంగా క్రమ పద్ధతిలో ఏ ఏ వయసులో ఏ టీకా వేయించుకోవాలి, క్రమం తప్పకుండా నట్టల మందు వెయ్యడం, టీకాలు వేయుటకు ముందు తరువాత వారం రోజులపాటు బి కాంప్లెక్స్ మందులు వాడాలన్నారు. పెద్ద కోళ్లకు కోడి పిల్లలకు బయో ఎంజైమ్స్ రోబో ఎథిక్స్ వాడి వాటి వ్యాధి నిరోధక శక్తి పెంచి వ్యాధులకు గురికాకుండా చూడాలన్నారు.రైతు సోదరులకు అవగాహన కల్పించాలని ఆదేశాలు జారీ చేశారు. కావున రైతు సోదరులు జాగ్రత్తలు తీసుకొని ఏవైనా మరణాలు అవనిగడ్డ కోడూరు నాగాయలంక మండలాలలోని రైతులు సహాయ సంచాలకులు బి సాంబశివరావును సంప్రదించాలన్నారు,

## ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై బీజేపీ సంబరాలు



**నందిగామ, ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్:** నందిగామ పట్టణ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ విజయోత్సవ సంబరాలు గాంధీ సెంటర్ లో నిర్వహించారు. చీపురున చీకొట్టారు చేతిని చిదిమేశారు కమలాన్ని వికసింప చేశారు. ఢిల్లీ అయినా గల్లీ అయినా బిజెపి లోనే మనమంతా మన నరేంద్ర మోడీతోనే మేమంతా అని చాటి చెప్పిన ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ నందిగామలో బాణాసంచాలతో మిఠాయిలతో సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య, పట్టణ అధ్యక్షులు మునగంటి కామేశ్వరరావు, మీడియా ఇన్చార్జ్ బండారు కేదార్నాథ్ శర్మ, చిరుమామిళ్ల శ్రీనివాసరావు కొత్త సాంబశివరావు, గోనెల సత్యనారాయణ,బాదర్ల ఆంజనేయులు, ఊటుకూరి సత్యనారాయణ గుప్తా చిట్టెం వెంకటనారాయణ, తుట రి కృష్ణ. ఎర్ర గొర్ల లక్ష్మణ్. మురుమూరి శివ, డాక్టర్ సత్యనారాయణ, వెంకటేశ్వరరావు ఆంజనేయులు, స్వామి పాల్గొన్నారు.

## బీజేపీ గెలుపుపై మంత్రి కొల్లు రవీంద్ర హర్షం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ డిల్లీలో అద్భుత విజయం సాధించిన బీజేపీలోని ప్రతి ఒక్కరికీ హృదయ పూర్వక అభినందనలు తెలిపారు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాలనా దక్షతకు ఈ గెలుపు నిదర్శనం, అప్రతిహతంగా విజయయాత్ర సాధిస్తున్న బీజేపీకి మరిన్ని విజయాలు సాధించాలి కోరుకుంటున్నాను. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రచారం ఢిల్లీ ఎన్నికల ముఖ చిత్రాన్ని మార్చేసింది.ప్రజాస్వామ్యంలో అభివృద్ధికి ఇచ్చే ప్రాధాన్యత ఢిల్లీలో బీజేపీ గెలుపుతో స్పష్టమైంది ప్రజలు అవినీతిని ఎప్పటికీ సహించరని ఢిల్లీ ఎన్నికల్లో ప్రజలు నిరూపించారు. డబుల్ ఇంజిన్ సర్కారుతో ఢిల్లీలో మరింత మెరుగైన పాలన,అభివృద్ధి ప్రజల చెంతకు చేరాలని, మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.

# విద్యార్థులు విలువలతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదగాలి

### ఎక్సైజ్ సీఐ అశ్రపున్నిస్సా బేగం





**కంచికచర్ల ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్ :** విద్యార్థులు విలువలతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఎక్సైజ్ అశ్రపున్నిసా బేగం ఆకాంక్షించారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నైతిక విలువలు, విద్య యొక్క ఆవశ్యకత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎక్సైజ్ సీఐ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నతరంగాల్లో స్థిరపడాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి నగదు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,ఎక్సైజ్ ఎస్సై గాలిబ్ సాహెబు పాల్గొన్నారు.

## వైభవంగా సత్య దేవుని వ్రతాలు

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** భీష్మ ఏకాదశి పర్వదిరాన్ని పురస్కరించుకొని స్థానిక శ్రీ లక్ష్మీనారాయణ స్వామివారి ఆలయ ఆవరణలో సామూహిక సత్య నారాయణ స్వామి వ్రతాలు శనివారం అత్యంత వైభవంగా జరిగాయి. దాదాపు 50 మంది దంపతులు ఈ వ్రతాల్లో పాల్గొనగా, అర్చక స్వామి దివి నరసింహా మూర్తి ప్రత్యేక పూజలు నిర్వహించి వ్రత ప్రాముఖ్యతను కథ రూపంలో వివరించారు. వ్రతాల్లో పాల్గొన్న దంపతులకు ఆలయ ధర్మకర్త పోతరాజు భాస్కరరావు అన్నపూర్ణ దంపతులు ఉచితంగా పూజా సామాగ్రి అందజేశారు. అర్చక స్వాములు తీర్థప్రసాదాలను అందించగా ఆలయ కార్య నిర్వహణ అధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## పులిగడ్డలో స్వచ్ఛభారత్



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పులిగడ్డ సర్కిల్లోని పోలీస్ ఔట్ పోస్టు వద్ద వాహనాలకు ఇబ్బందిగా ముళ్ళ చెట్లు భారీగా పెరగడంతో సిఐ గాజుల యువ కుమార్ ఆదేశాలతో కంపను తొలగించారు. గ్రామ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం పోలీస్ అవుట్ పోస్ట్ ప్రక్కన భారీగా పెరిగిన ముళ్ళకంపను తొలగించి వాహనదారులకు ఇబ్బంది కలగకుండా స్వచ్ఛభారత్ నిర్వహించారు. దీంతో పలువురు సీఐ యువకుమార్ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్లకు అభినందనలు తెలిపారు.

## సర్పంచిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సింహాద్రి




**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న చిరువోల్లంక సర్పంచ్ సుబ్రహ్మణ్యాన్ని మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు శనివారం పరామర్శించారు.మండల పరిధిలోని దక్షిణ చిరువోలంక గ్రామానికి చెందిన సర్పంచ్ సనక సుబ్రహ్మణ్యం ఇటీవల అనారోగ్యానికి గురై హాస్పిటల్ లో చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న తరుణంలో సింహాద్రి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని ధైర్యంగా ఉండాలని సూచించారు. ఆయన వెంట జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## 15న కుంభమేళాకు అవనిగడ్డ డిపో నుండి బస్ సర్వీస్

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** దివిసీమ ప్రజల సౌకర్యార్థం ఏపీఎస్ ఆర్టీసీ అవనిగడ్డ డిపో నుండి కుంభమేళాకు ప్రత్యేక సర్వీస్ నడుపుతున్నట్లు డిపో మేనేజర్ కె.హనుమంతరావు శనివారం విలేకరులకు చెప్పారు. ప్రయాగ రాజ్‌లో జరుగుతున్న కుంభమేళాకు ఏసి స్లీపర్ బస్సులను నడుపుటకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు చెప్పారు. మార్గమధ్యంలో ఉన్న అరసవెల్లి, పూరి, భువనేశ్వర్,గయా,బుద్ధ గయ,వారణాసి, ప్రయాగ్రాజ్ (కుంభమేళా స్థానం) అయోధ్య, నైమిశారణ్యం మొదలైన ప్రసిద్ధ దేవాలయాలను సందర్శించుకునే విధంగా స్పెషల్ బస్సులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కుంభమేళ కు బస్సులు ఈనెల 15వ తేదీ శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు బయలుదేరి 8 రోజులు యాత్ర చేసి తిరిగి డిపోకు చేరుకుంటాయని అన్నారు. ఈ ప్రత్యేక బస్సులకు రిజర్వేషన్ సదుపాయం ఏర్పాటు చేయడం జరిగిందని కుంభమేళాకు వెళ్లేందుకు ఆసక్తిగల వారు వెంటనే రిజర్వేషన్ చేయించుకోవాలని అన్నారు. మరిన్ని వివరాలకు 9959225 466 గాని 9963658630, నెంబర్లను సంప్రదించాలన్నారు.

## ఆలపాటిని గెలిపించేందుకు కృషి చేయాలి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా జనసేన వీర మహిళ కృష్ణకుమారి పట్టభద్రుల ఇళ్లకు వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. కృష్ణా గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా కూటమి బలపరిచిన ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ను గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమె అన్నారు. శనివారం ఆమె 6,9 వార్డులలో ఇంటింటా ప్రచారం నిర్వహించి అసెంబ్లీ ఎన్నికల తర్వాత జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కూటమి ప్రభుత్వము అధికారంలోకి వచ్చిన ఏడు నెలల కాలంలో చేసిన అభివృద్ధిని వివరిస్తూ అధిక మెజార్టీతో ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు విజయం సాధించేలా కృషి చేయాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు.

## కుంభమేళాకు మచిలీపట్నం నుండి రెండు అదనపు రైళ్లు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మచిలీపట్నం నుండి కుంభమేళాకు రెండు అదనపు రైళ్లు ఏర్పాటు చేయటం పట్ల విశ్వహిందూ పరిషత్ కృష్ణాజిల్లా అధ్యక్షులు డాక్టర్ బూరగడ్డ శ్రీనాథ్ శనివారము ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్ లో అత్యంత భక్తిశ్రద్ధలతో అశేష భక్త సందోహంతో యావత్ ప్రపంచమే నివ్వేరపోయేలా క్రమశిక్షణతో కొనసాగుతున్న కుంభమేళాకు భక్తులు తాకిడి భారీగా ఉండటంతో రైళ్లలో వెయిటింగ్ లిస్టు ఎక్కువగా ఉండి భక్తులకు ఇబ్బందిగా ఉందని పరిస్థితులను గమనించి ప్రత్యేక అదనపు రైల్వే సర్వీసుల కోసం భారత ప్రధాని నరేంద్ర మోడీ సంబంధిత రైల్వే ఉన్నతాధికారులకు జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూరుగడ్డ శ్రీనాథ్ లేఖలు రాసినట్లు తెలిపారు.దీనికి తోడు జిల్లా విహెచ్.పి శ్రేణులు విజయవాడ మచిలీపట్నంలలో సంబంధిత రైల్వే ఉన్నత అధికారులను కలిసి అదనపు రైలు ఏర్పాటు చేయవలసినదిగా వినతి పత్రాలు సమర్పించగా, పరిస్థితులు సమీక్షించిన డిఎంఓ కార్యాలయం రైల్వే ఉన్నతాధికారులు మచిలీపట్నం నుండి ఈనెలలో 2 ప్రత్యేక అదనపు రైళ్లు ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించి వాటి షెడ్యూలను విడుదల చేశారు. ప్రజల ఇబ్బందులు వివరిస్తూ బూరగడ్డ శ్రీనాథ్ లేక రాసిన వెంటనే సహృదయంతో స్పందించిన ప్రధానినరేంద్ర మోడీ పిఎం ఓ కార్యాలయానికి సంబంధిత రైల్వే ఉన్నతాధికారులకు ధన్యవాదాలు తెలియజేసినట్లు బూరుగడ్డ శ్రీనాథ్ పేర్కొన్నారు. ఒక ట్రైను ఎనిమిదవ తేదీ శనివారము ఉదయము బయలుదేరగా రెండవ ట్రైన్ ఈనెల 16వ తేదీ ఆదివారము ఉదయం 11 గంటలకు బయలుదేరుతుంది అన్నారు. ఈ సదాఅవకాశాన్ని జిల్లాలో వెల్లదలిచిన దివిసీమ భక్తులు ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అన్నారు.

## సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో భీష్మ ఏకాదశి పూజలు





**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడివాడ కోత్తి బొమ్మ సెంటర్లోని శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో భీష్మ ఏకాదశి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. తొలుత వేద పండితులు వల్లూరి రామకృష్ణ, సాతులూరి అనిల్ కుమార్ దేవస్థానంలో భక్తులతో సామూహిక సత్యనారాయణ వ్రతాన్ని నిర్వహించారు. వెన్నపూస అలంకారంలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. తెల్లవారుజాము 3గంటల నుండి గ్రూపులుగా నిర్వహించిన సామూహిక సత్యనారాయణ స్వామి వారి వ్రతాల్లో 600 మంది దంపతులు పాల్గొన్నట్టు నిర్వాహకులు చెప్పారు.

## భీష్మ ఏకాదశి ప్రత్యేక పూజలు



**కంచికచర్ల ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్ :** భీష్మ ఏకాదశి సందర్భంగా శనివారం వైష్ణవ దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలం లోని గొట్టుముక్కల గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వసంత వేణుగోపాల స్వామి వారి దేవాలయంలో విశేష పూజలు నిర్వహించారు. స్వామివార్లకు పూలతో వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ భక్తులను ఆకట్టుకుంది. రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి వారులకు పూజారి ముత్తేవి కేశవాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# రాజ్యాంగాన్ని నీరు కార్చడంలో పరాకాష్ట ఎస్సీ కులాల వర్గీకరణ



**విజయవాడ మేజర్ న్యూస్ :** అంబేద్కర్ రాజ్యాంగానికి బీజేపీ అంత ఆర్ఎస్ఎస్ శక్తులు తూట్లు పొడుస్తున్నాయని హిందూ రాజ్యాంగం మనువాద రాజ్యాంగాన్ని తీసుకురావాలని శతవిధాల ప్రయత్నిస్తున్నారని జై భీమ్ నాగేశ్వరరావు అన్నారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో బహుజన రాజకీయ పార్టీల జేఏసీ ఆధ్వర్యంలో చర్చ వేదిక జరిగింది. ఈ కార్యక్రమానికి జై భీమ్ నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. జై భీమ్ నాగేశ్వరరావు మాట్లాడుతూ సుప్రీం కోర్టు దగ్గర నుండి హైకోర్టులన్నీ కాషాయమయం అయ్యాయి అని, బార్ కౌన్సిల్ కూడా అందుకు అనుకూలంగా ఆర్ఎస్ఎస్ కార్యక్రమాన్ని అమలు జరుపుతున్నాయని అన్నారు. సుప్రీంకోర్టుకి చీఫ్ జస్టిస్ గా ఉన్నాయన జస్టిస్ చంద్ర చూడ్ బాబ్రీ మసీదు కేసులో దేవుడు చెప్పినట్టు తీర్పు ఇచ్చానని అనడం మన న్యాయవ్యవస్థ యొక్క దిగజారుడుతనాన్ని తెలియజేస్తుంది అని అన్నారు. అలాగే రంజన్ గోగ్గై అన్నిటికీ మించి కేసులు ఎవిడెన్స్ ఉన్న ఆ ఎవిడెన్స్ నేను తీసుకొనని చెప్పడం హాస్యాస్పదం. ప్రధాన న్యాయమూర్తి చట్టానికి పాత్ర వేశాడన్నారు. నోట్ల రద్దు కేసులో తీర్పు ఏమి చెప్పాలో తెలియక తూతూ మంత్రంగా తీర్పు ఇవ్వడం మెజారిటీ సభ్యులు అది సరైన చర్య అని చెప్పడం ప్రజలకు కళ్ళకు గంతులు కట్టినట్టుగా లేదా! మహారాష్ట్ర కేసులో మొదట ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా తీర్పు ఇచ్చి ఆ తర్వాత స్పీకర్ ది తప్పని చెప్పడం ప్రజల దృష్టిలో న్యాయమూర్తులు నవ్వుల పాలు కాలేదా! అని అన్నారు. ప్రస్తుతం ఎస్సీ వర్గీకరణ కేసులో సుప్రీం కోర్ట్ ఇచ్చిన తీర్పు గోరాతి ఘోరమైందన్నారు. ఒక రాష్ట్రంలో సమస్య కొరకు దేశవ్యాపిత కుల చిచ్చుని మంట పెట్టిందని ఇది అంబేద్కర్ ఆశించిన బడుగు వర్గాల ఐక్యతని దెబ్బతీస్తుందని జై భీమ్ నాగేశ్వరరావు అన్నారు. ఆంధ్ర బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షులు పంతగాని రమేష్ మాట్లాడుతూ ఎస్సీ కులాల వర్గీకరణ కేసులో సుప్రీం కోర్ట్ అతి దారుణమైన తప్పు చేసిందని ఇది ప్రెసిడెన్షియల్ ఆర్డర్ కి రాజ్యాంగానికి వ్యతిరేకమని అన్నారు. ఈ తీర్పుని ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నామని రమేష్ చెప్పారన్నారు. ఆయన మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ బిజెపి శక్తులు అన్ని వ్యవస్థలను ఆక్రమించారన్నారు. పునాది వర్గాలను అంటే దళితులను చీల్చే తీర్పు ఇచ్చారు. భవిష్యత్తులో వాళ్లు రాజకీయ శక్తిగా పెరగడానికి అవకాశం లేకుండా చేశారు. శాశ్వత కార్మిక వర్గంగా ఉండే విధంగా తీర్పు ఉందన్నారు. ఎల్ జె డి నాయకులు బూరుగు రత్నం మాట్లాడుతూ ఎస్సీలకు సంబంధించి ఏ సమస్యపై అయినా నిర్ణయం తీసుకునే దానికి రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం లేదని చెప్పారు. ఇది ప్రధానమంత్రి చెప్పినట్లుగా ఇచ్చిన తీర్పని అన్నారు. ఎస్సీల సమస్యలు నిర్ణయం తీసుకునే దానికి పార్లమెంట్ కి మాత్రమే అధికారం ఉందని అన్నారు. రాజ్యాంగం ఆర్టికల్ 341లో నిర్దేశించిన సూత్రాలకు ఇది వ్యతిరేకమని అన్నారు. సుప్రీం కోర్ట్ అనేకమైన దుర్మార్గమైన తీర్పులుస్తుందని రాజ్యాంగాన్ని సుప్రీం కోర్ట్ కాల్తరు చేయడం లేదని అన్నారు. ఎస్సీ వర్గీకరణ తీర్పు కూడా అందులో భాగమేనని పునాది వర్గాలను ఆసక్తులను చేయటమే దీని ఉద్దేశమని అందువలన ఆ తీర్పుని అందరూ వ్యతిరేకించాలని చెప్పారు. మహాజన రాజ్యం పార్టీ నాయకులు సంఘటి మనోహర్ మాట్లాడుతూ సుప్రీం కోర్ట్ తీర్పు ఎస్సీలను దేశవ్యాప్తంగా ఒకరి మీద ఒకరు కొట్టుకునే విధంగా తగాదా పడే విధంగా చేసిందని అన్నారు. అన్నదమ్ములుగా కలిసి ఉండవలసిన వారిని నిడదీయడమే దీని లక్ష్యం అని అన్నారు. ఇది మనువాద అగ్రకుల రాజ్యాన్ని శాశ్వతం చేసుకునే దానికి ఈ తీర్పు ఇచ్చారని అన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న రాజకీయ పార్టీల వారందరూ ఎస్సీ వర్గీకరణ తీర్పును వ్యతిరేకిస్తూ తీర్మానం చేశారు. ఇది పార్లమెంట్ మాత్రమే నిర్ణయించవలసిన విషయమని తీర్మానించారు. ఓటు ద్వారా, రాజకీయ పోరాటం ద్వారా రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని తీర్మానించారు.ఈ సమావేశంలో జై భీమ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డేనియల్, సోషల్ డెమొక్రటిక్ పార్టీ నాయకులు సత్తార్, దళిత సంక్షేమ పార్టీ నాయకులు తవణం భూషణం, చల్లా నరసింహారావు, మొదలగు పాల్గొన్నారు.

# సచివాలయ ఉద్యోగుల సమస్యలపై కూటమి ప్రభుత్వం స్పందించాలి



**విజయవాడ మేజర్ న్యూస్ :** గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యలపై కూటమి ప్రభుత్వం స్పందించి పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి గ్రామ వార్డు సచివాలయం ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం మనోహర్ బాబు విజ్ఞప్తి చేశారు. గ్రామ వార్డు సచివాలయం ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వెటర్నరీ కాలనీలోని ఎపి అగ్రికల్చరల్ ఆఫీసర్స్ అసోసియేషన్ మీటింగ్ హాల్ లో శనివారం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. మనోహర్ బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె అజయ్ బాబు, అసోసియేషన్ అధ్యక్షుడు కే బాబురావు లు పాల్గొని మాట్లాడుతూ తమకు జీతభత్యాలు మదర్ డిపార్ట్మెంట్ నుండి చెల్లించాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరారు. జి ఓ ఎం ఎస్ 107 అనుసరించి జాబ్ చార్ట్ అమలు పరచాలని, సెక్రటరీ స్థానంలో ఆఫీసర్ గా హోదాను మార్చాలని, ప్రమోషన్ పాలసీ ఇంతవరకు రూపొందించలేదని, ప్రమోషన్ పాలసీని రూపొందించి అమలు చేయాలని, కూటమి ప్రభుత్వం తమ సమస్యలపై అసెంబ్లీలో చర్చించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం న్యాయం చేయని పక్షములో, వచ్చే ఏప్రిల్ నెలలో ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో యు ఎన్ జి వొ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు, గ్రామ సచివాలయ సెక్రటరీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఊహలకు అందనివిధంగా అద్భుతంగా డ్యాన్స్ ఐకాన్ 2




**విజయవాడ మేజర్ న్యూస్ :** డాన్స్ లవర్స్ ను మెస్మరైజ్ చేసిన డ్యాన్స్ ఐకాన్ సీజన్ 1కు కొనసాగింపుగా డ్యాన్స్ ఐకాన్ సీజన్ 2 వైల్డ్ ఫైర్ ఫిబ్రవరి 14వ తేదీ నుంచి ఆహా ఓటీటీలో ప్రీమియర్ కు రెడీ అయ్యిందని ప్రముఖ యాంకర్, దర్శకుడు, డాన్స్ ఐకాన్ సీజన్ 2 హోస్ట్ ఓంకార్ తెలిపారు. డ్యాన్స్ ఐకాన్ 1 ఎంత సక్సెస్ అయ్యిందో అందరికి తెలుసని, డాన్స్ ఐకాన్ 2 అంతకుమించి అలరించబోతుందని చెప్పారు. నగరంలోని ఓ ప్రముఖ హోటల్లో డాన్స్ ఐకాన్ 2 టీం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యాంకర్ ఓంకార్ మాట్లాడుతూ...ఇప్పుడు డ్యాన్స్ ఐకాన్ 2 వైల్డ్ ఫైర్ ను మీ ముందుకు తీసుకొస్తుండటం సంతోషంగా ఉందన్నారు. హీరోయిన్ ఫరియా అబ్దుల్లా హోస్ట్ గా చేస్తుండటం హ్యాపీగా ఉందన్నారు. శేఖర్ మాస్టర్ సెకండ్ టైమ్ ఈ షోకు జడ్జ్ గా వ్యవహరిస్తున్నారని,డ్యాన్స్ ఐకాన్ 2 వైల్డ్ ఫైర్ మీకు ఓవరాల్ ఎంటర్ టైన్ మెంట్ ఇస్తుందన్నారు. డ్యాన్స్, ఎంటర్ టైన్ మెంట్..ఇలా మీకు కావాల్సిన ప్రతి ఎలిమెంట్ మా షోలో ఉంటుందన్నారు. డ్యాన్స్ ఐకాన్ 2 – వైల్డ్ ఫైర్లో ఐదుగురు కంటెస్టెంట్స్ మిమ్మల్ని సర్ ప్రైజ్ చేస్తారని చెప్పారు. పంచభూతాల్లాంటి వారి పర్ ఫార్మెన్స్ ప్రేక్షకులను మెస్మరైజ్ చేస్తుందన్నారు. ముఖ్యంగా ఇద్దరు పిల్లల పర్ ఫార్మెన్స్ టాక్ ఆఫ్ ది టౌన్ అవుతుందన్నారు. ముగ్గురు హోస్ట్ లతో పాటు మరో నలుగురు మెంటార్స్ ఉంటారని,. డ్యాన్సర్ జాను లైరి, ప్రకృతి, మానస్, దీపిక ఈ నలుగురు మెంటార్స్ ఉంటారని చెప్పారు. డ్యాన్స్ ఐకాన్ 2 – వైల్డ్ ఫైర్ లో ఫస్ట్ రౌండ్ విజేతలను మెంటార్స్ నిర్ణయిస్తే, సెకండ్ రౌండ్ లో ఎవరు విజేతలు అనేది ప్రేక్షకులు తమ ఓటింగ్ ద్వారా డిసైడ్ చేస్తారని అన్నారు. డ్యాన్స్ ఐకాన్ 2 – వైల్డ్ ఫైర్ చేసే అవకాశం ఇచ్చిన ఆహాకు థ్యాంక్స్ చెప్పారు. డ్యాన్స్ ఐకాన్ 2 – వైల్డ్ ఫైర్ హోల్ సమ్ ఎంటర్ టైన్ మెంట్ ఇచ్చే కంప్లీట్ డ్యాన్స్ షో అని అన్నారు. అనంతరం డాన్స్ ఐకాన్ 2 మెంటర్స్ మానస్, దీపిక మాట్లాడుతూ సీరియల్ లో భార్యాభర్తలుగా నటిస్తూ వచ్చామని, ఈ డ్యాన్స్ షోలో మాత్రం మెంటర్లుగా ఒకరితో మరొకరు పోటీపడబోతున్నామని తెలిపారు. ఇటువంటి అవకాశం కల్పించిన ఓంకార్కు ధన్యవాదాలు తెలియజేశారు. డ్యాన్స్ ఐకాన్ 2 ఊహలకు అందనివిధంగా అద్భుతంగా ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంటుందని చెప్పారు. ఈ సమావేశంలో మెంటర్ ప్రకృతి,డాన్స్ మాస్టర్ యశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికతకు నిలయంగా గుడివాడ



### సిద్ధి వినాయక స్వామి వారి ఆలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడులకు నిలయమైన గుడివాడ ఆధ్యాత్మిక కేంద్రంగా బాసిల్లుతుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడివాడ గణేష్ నగర్లోని అత్యంత వైభవంగా జరిగిన త్రిశక్తి త్రిమూర్త స్వరూప శ్రీ సిద్ధి వినాయక స్వామి వారి నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ట వేడుకల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శనివారం పాల్గొన్నారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య దేవస్థానంలో ప్రతిష్టించిన దేవతామూర్తుల విగ్రహాలకు ఎమ్మెల్యే రాము ప్రత్యేక పూజలు నిర్వహించి, హోమ పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యేకు వేద పండితులు ఆశీర్వచనాలు అందచేయగా దేవస్థాన కమిటీ పెద్దలు ఆయనను సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గుడులకు నిలయమైన గుడివాడలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన శ్రీ సిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న విగ్రహ ప్రతిష్ట వేడుకల్లో పాల్గొనడం సంతోషకరమన్నారు. ఆధ్యాత్మిక కేంద్రంగా గుడివాడ బాసిల్లు తుందని, ఈ కార్యక్రమాల నిర్వహణకు తాను అన్ని విధాలుగా సహకరిస్తాన న్నారు. శ్రీ సిద్ధి వినాయక స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే రాము ఆకాంక్షించారు. నూతన దేవస్థాన విగ్రహ ప్రతిష్ట వేడుకల్లో గుడివాడ జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి నాయకు లు చేకూరు జగన్మోహన్రావు, యక్కలి మణిదీప్, దేవస్థాన కమిటీ అధ్యక్షుడు కోటేశ్వరరావు, కార్యదర్శి వెంకటేశ్వరరావు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.







#### ప్రతిష్టలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది

##### జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్

పట్టణ, ఎన్టీఆర్ కాలనీ శివారు, గణేష్ నగర్ లో.. త్రిశక్తి త్రిమూర్తి స్వరూప శ్రీ సిద్ధి వినాయక నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ ఈ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని ఈ దేవస్థానం నిర్మాణం కోసం కాశి, అయోధ్య, మధురై, కాంచీపురం, ఉజ్జయిని, పూరి, అవంతిక, ద్వారక క్షేత్రాలు, ద్వాదశ జ్యోతిర్లింగాల, నుండి అష్టాదశ శక్తి పీఠాల, నుండి అనేక పుణ్యక్షేత్రాల నుండి మట్టి, నీరు తెచ్చి ధన్వంతరీ కలశంలో ప్రతిష్టించటం.. చాలా గొప్ప విషయమని ఈ నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి రావడం అదృష్టంగా భావిస్తున్నానని వారన్నారు. అనంతరం స్వామివారి దర్శించుకుని వేద పండితుల ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కొదమల గంగాధర్ రావు, గుడివాడ నియోజకవర్గ నాయకులు సందు పవన్, గన్నవరం నియోజకవర్గ నాయకులు గరికిపాటి శివశంకర్, రూరల్ మండలం ఉపాధ్యక్షుడు. బట్టు రవికిరణ్, వీర మహిళా నాయకురాలు సీతాలు సుభాషిని, గేదల కళ్యాణి, ఆలయ కమిటీ సభ్యులు బురిడీ శాంతి నాయుడు, సోమన నాగేంద్ర, బురిడీ రామకృష్ణ, సిద్ధిని కోటేశ్వరరావు, గుడివాడ పట్టణ జనసేన పార్టీ నాయకులు. వంగలపూడి రాము, సయ్యద్ నజీర్, పెద్ది కిషోర్, లోయ ప్రసాద్, మోగసాల ఆదినారాయణ, మండల నాయకులు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు



**గుడివాడ, మేజర్ న్యూస్:** సమస్యల పరిష్కారానికి పార్టీ కార్యాలయంలోని ప్రజావేదికలో ప్రతీ శనివారం ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేస్తున్నట్టు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలిపారు. టిడిపి పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు అధ్యక్షతన పట్టణంలోని 1, 36,15 వార్డులోని సమస్యల పరిష్కారానికి వార్డు ప్రజల నుండి వినతులను శనివారం స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల నుండి స్వయంగా తెలుసుకున్న సమస్యలను రోజులో కనీసం ఒక్క సమస్యనైన పరిష్కరించాలనే నిర్ణయంతోనే ఈఏర్పాటు చేసినట్టు చెప్పారు. శనివారం స్థానిక ఏలూరురోడ్డులోని టిడిపి కార్యాలయలంలోని ప్రజావేదికలో టిడిపి పట్టణాధ్యక్షుడు. దింట్యాల



రాంబాబు అధ్యక్షతన పట్టణంలోని 1,36,15 వార్డులోని సమస్యల పరిష్కరానికి వార్డు ప్రజల నుండి విన్నతి పత్రాలను స్వీకరించారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కారం చేసేందుకు కృషి చేస్తానన్నారు. పట్టణంలో ప్రతి రోజు పర్యటనలు చేసి ప్రజల నుండి సమస్యలు తెలుసుకున్నామని, ఇప్పటి వరకు త్రాగునీరు, శానిటేషన్లో ఉన్న లోపలను గుర్తించి సరిచేయడం జరిగిందన్నారు. టిడ్కో కాలనీలో చేత్త సేకరణకు డస్టు బిన్నుల ఏర్పాటు, త్రాగునీరు సమస్యను కొంత వరకైన పరిష్కరించే విధంగా అధికారులతో మాట్లాడడం జరిగిందన్నారు. మూడేళ్ల క్రితం ఏర్పడిన పాత పంపుల చెరువు గండిని ప్రస్తుతం పూడ్చివేయడం జరిగిందన్నారు. గుడివాడ పట్టణంలో ట్యాంకర్లు లేకుండా చేసి ప్రతి ఇంటికి త్రాగునీరు అందిస్తామన్నారు. పట్టణ పరిధిలో రోడ్ల అభివృద్ధికి సిఎం చంద్రబాబు 10 కోట్ల రూపాయలను మంజూరు చేశారని, త్వరలోనే రోడ్ల అభివృద్ధి పనులు ప్రారంభం అవుతాయన్నారు. ప్రజలు నేరుగా తమ కార్యాలయంలోకి వచ్చి తమ సమస్యలను తెలియజేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కంచర్ల సుధాకర్, దాసు శ్యామ్ కుమార్, కొలుసు రాజా, శివాజీ, తదితరులు పాల్గొన్నారు.

# ధ్వజస్తంభంపై గంటలు కొట్టుకోవడం ముత్యాలమ్మ తల్లి మహిమ !

### మగవారు అమ్మవారి వేషధారణ ! : ఆధ్యాత్మిక సేవకులు ఏస్ ఏస్ ఆర్







**అమరావతి మేజర్ న్యూస్ :** ముత్యాలమ్మ జాతర ప్రారంభించిన సందర్భంగా గరిగలతో మగ వారు అమ్మవారి వేషధారణలో భాగంగా చీరెలు, జాకెట్లు వేసుకుంటారు. ఇది వారు అమ్మవారికి మొక్కు తీర్చుకునే కార్యక్రమంలో భాగమే! గ్రామ పొలిమేరలో ముత్యాలమ్మ చెట్టుకు ఘనంగా పూజలు నిర్వహిస్తారుగరిగలు,తలమీద పెట్టుకునేందుకు తలపాగా చుట్టుకుంటారు. అమ్మవారి వేషధారణలో వున్న మగవారి బంధువులు సహకరిస్తారు. ఈ సమయంలో ధ్వజస్తంభం వద్ద ఉన్న పోతురాజు విగ్రహం వద్ద వివిధ రకాల వాయిద్యాలతో శబ్దాలు మిన్నంటుతాయి. గ్రామ దేవతలు 101 మంది. వారికి పోతురాజు ఒక్కడే సోదరుడు. ఆయన అనుమతిలేనిదే గ్రామ దేవతలు గ్రామ సంచారం చేయడానికి అవకాశం వుండదు. అమ్మవారి అలంకరణలో వున్న వారిని ముత్యాలమ్మ తల్లిగ భావిస్తారు.గరిగలు పట్టుకున్నవారు గ్రామ సంచారం చేయడానికి పోతురాజు అనుమతి కోసం ఎదురు చూస్తుంటారు. పోతురాజును సంతృప్తి పరచడానికి ధ్వజస్తంభం ముందు వున్న పోతురాజు విగ్రహం వద్ద వివిధరకాల వాయిద్యాల ఘోష చేస్తుంటారు. ఆయన అనుమతి ఇచ్చినట్లుగా ధ్వజస్తంభం పైన ఉన్న గంటలు వాటంతటవే మోగుతాయి.అమ్మవారు తాను వున్నానని భక్తులకు తెలియచెప్పేందుకే సత్యం పలికినట్లు భక్తులు భావిస్తారు. కర్రపట్టుకుని ముందు నడుస్తున్న వారు పోతురాజుగా భావిస్తారు. అనంతరం గరిగలు పట్టుకున్న వారంతా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్ళి భక్తుల కష్ట సుఖాలు తెలుసుకుంటారు. సాయంత్రం 5 గంటలకు ప్రారంభమైన గరిగల వూరేగింపు అర్ధరాత్రి12 గంటల వరకు కొనసాగుతుంది. భక్తులు తమ కోర్కెలు అమ్మవారికి చెప్పుకుంటారు. దాదాపు నెల రోజుల లోపుగా వారి కోర్కెలను అమ్మవారు తీరుస్తారని భక్తుల విశ్వాసం. కోర్కెలు ఫలించిన తర్వాత వారు అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటారు.



### ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ విజయదుందుభి

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ విజయదుందుభి మ్రోగించిన సందర్భంగా అవనిగడ్డ నియోజకవర్గం అవనిగడ్డ మండల పార్టీ అధ్యక్షురాలు బి విజయలక్ష్మి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. 27 సంవత్సరాల తర్వాత ఈ గెలుపు ప్రధాని నరేంద్ర మోడీ గొప్పదనాన్ని చాటేలా ప్రజలు తీర్పు నిచ్చారని, ఆప్ పార్టీని పూర్తిగా చీపురుతో తుడిచి వేసి మళ్లీ కమలానికి మద్దతు తెలియజేశారని విజయలక్ష్మి అన్నారు. అవినీతి ఆమ్ ఆద్మీ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చలేని ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పారని, అలాగే 70 స్థానాల్లో నిలబడిన కాంగ్రెస్ పార్టీకి ఒక సీటు ఇవ్వకుండా తగిన బుద్ధి చెప్పారని, కేజ్రీవాల్ స్కాంలకు స్వస్తి పలికి బీజేపీకీ పట్టం కట్టిన ఢిల్లీ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ కో కన్వీనర్ తుంగల వెంకట గిరి, సీనియర్ నాయకులు సిర్విసెట్టీ రాంప్రసాద్, మునగాల బాలకృష్ణ, బచ్చు మురళీకృష్ణ,సనకా రామలక్ష్మి, బచ్చు వెంకట లక్ష్మీ, కమ్మిలి ఇందిరా, బచ్చు పార్వతి, మండల ప్రజలు పాల్గొని మిఠాయిలు పంచుకున్నారు.

## నేషనల్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌లో నాలుగు మెడల్స్ సాధించిన శ్రీనాథ్



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** 44 వ నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ పోటీలలో యుటిఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.ఎల్ శ్రీనాథ్ గోల్డ్ మెడల్ సాధించారు. రాజస్థాన్ లోని అల్వార్‌లో ఫిబ్రవరి 6, 7, 8 తేదీల్లో జరిగిన పోటీలలో గుడ్లవల్లేరు నీలకంఠేశ్వరపురం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కేఎల్ శ్రీనాథ్ (45) హేమర్ త్రో, డిస్కస్ త్రోలో గోల్డ్ మెడల్స్ సాధించారు. షాట్ పుట్ విభాగంలో బ్రోన్జ్ మెడల్, 400 మీటర్స్ రిలే విభాగంలో సిల్వర్ మెడల్ సాధించారు. 44 వ నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్‌లో మొత్తం నాలుగు మెడల్ సాధించినట్లు ఆయన తెలిపారు. విజేత శ్రీనాథ్ ను యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు ఎల్ నరేంద్ర, వరలక్ష్మి, మండల యుటిఎఫ్ అధ్యక్షులు ఎం.ఆరోగ్యం, ప్రధాన కార్యదర్శి ఎం.హరి శ్రీనివాస్ పలువురు అధికారులు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

## ఘనంగా శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాలు



**నందిగామ, ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్:** పట్టణం లో వేంచేసి ఉన్న శ్రీ శుక శ్యామలాంబ సహిత రామలింగేశ్వర స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు శనివారం ఆలయ ఈవో గంగాధర్ ఆలయ అనువంశిక



ధర్మకర్త వాసిరెడ్డి మురళి రాఘవ కుమార్ పర్యవేక్షణలో రామలింగేశ్వర స్వామి వారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, శ్యామలాంబ అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు, కుంకుమార్చన పూజలు, సాయంత్రం ఆలయ స్థానాచార్యులు ముదిగొండ శశాంక ఆరాధ్య, ఆలయ పురోహితులు సన్నిధానం కిషోర్ శర్మ ఆలయ ఉప ప్రధాన అర్చకులు దండిభట్ల బాలకృష్ణ శాస్త్రి ముఖ్య అర్చకులు యడవల్లి సీతారామకృష్ణ ప్రసాద్ సత్య కృష్ణ పవన్ కుమార్ల ఆధ్వర్యంలోమహా గణపతి పూజా పుణ్యాహవాచనం వాస్తు పూజ, అఖండ ప్రతిష్టాపన అంకురారోపణ అగ్ని ప్రతిష్టాపన ధ్వజారోహణ పూజలు జరిగాయి, సంతానం కోసం పలువురు దంపతులకునంది ముద్దలను పలువురు కు అందజేశారు, రథం సెంటర్లో ఏర్పాటు చేసిన కళావేదికపై భాగవతల వెంకట రామశర్మ శిష్య బృందం చే కూచిపూడి జానపద నృత్య ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది. స్వామివారిని నంది వాహనంపై మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమగ్రామ సేవ ఘనంగా నిర్వహించారు.

## ప్రయాగ్ రాజ్ మహా కుంభమేళాలో గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు



**గన్నవరం, ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్ :** ప్రయాగ్ రాజ్ లో జరుగుతున్న మహా కుంభ మేళా లో గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే, ఏపీ ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు శనివారం పవిత్ర గంగ స్నానం ఆచరించారు. ఆయన తో పాటు మంత్రి కొల్లు రవీంద్ర, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, టీడీపీ సీనియర్ నాయకులు చెరుకూరి వసంత్ కుమార్, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త బాలకృష్ణ గురూజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, గన్నవరం నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకువెళ్లాలని గంగమ్మ కు పూజలు చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ మాట్లాడుతూ సంగమంలో పవిత్ర స్నానం చేసే అవకాశం లభించడం ధన్యమైన అనుభూతి ఇచ్చిందన్నారు. ప్రయాగరాజ్ విమానాశ్రయంలో 8 గంటల పాటు ఓపికగా వేచిచూసిన తర్వాత పవిత్ర జలాల్లో అడుగు పెట్టిన వెంటనే, ఆ దీర్ఘ నిరీక్షణ వల్ల వచ్చిన అన్ని అలసటలు పూర్తిగా తొలిగిపోయాయన్నారు. అవి లోతైన శాంతి, ఆధ్యాత్మిక తృప్తితో మారిపోయాయని ఈ అనుభవం ఎంతో మానసికంగా పునరు తేజపరిచేలా, ఆనందదాయకంగా అనిపించిందన్నారు. ప్రతి వేచిచూసిన క్షణం సార్థకమైనదిగా మారిందని తన భావాన్ని వ్యక్తం చేశారు. శుక్రవారం బెంగుళూరు నుండి ప్రత్యేక విమానంలో ప్రయాగ్ రాజ్ కు వెళ్లిన విషయం తెలిసిందే. కాగా శనివారం ఉదయం త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి ని ప్రయాగ్ రాజ్ ఎయిర్ పోర్ట్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. కొద్దిసేపు ముచ్చటించి అనంతరం గవర్నర్ ను సన్మానించారు.

## ముత్యాలమ్మ జాతర ప్రారంభించిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు దంపతులు





### ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు

**అమరావతి మేజర్ న్యూస్ :** తరతరాలుగా భద్రాచలం కొత్తగూడెం దుమ్ముగూడెం గ్రామంలో వెలిసియున్న శ్రీ ముత్యాలమ్మ తల్లి 23 వ జాతర మహోత్సవాలు శనివారం ఆరవ రోజుకు చేరాయి. వేలాదిగా భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించి వెళ్తున్నారు. తొమ్మిది రోజులు పాటు ఈ ఉత్సవాలు ఈనెల 11 వ తేదీ వరకు కొనసాగుతున్నాయి. సోమవారం అమ్మవారికి ఉపవాసాలు చెప్పడంతో జాతర ప్రారంభమైనది. దుష్టశక్తులు గ్రామంలోకి ప్రవేశించకుండా గ్రామ పొలిమేరలో డప్పు వాయిద్యాల సందడి మారుమ్రోగింది. భక్తులు ఇచ్చిన నూతన పట్టువస్త్రాలు, పూల మాలలతో అలంకరణ అభిషేకాలు, పుష్పాలంకరణ, కుంకుమ పూజలు నిర్వహించారు. భద్రాచలం శాసనసభ్యుడు డాక్టర్ తెల్లం వెంకట్రావు దంపతులు అమ్మవారిని దర్శించుకున్నారు. సాయంత్రం 4 గంటలకు భక్తులతో, మేళతాళాలు, డప్పు వాయిద్యాల నడుమ ఊరేగింపుగా వెళ్ళి పుట్ట బంగారం తీసుకుని వచ్చారు. అమ్మవారికి అఖండ దీపారాధన కార్యక్రమం నిర్వహించారు. రెండవ రోజున మంగళవారం భద్రాచలం మాజీ శాసనసభ్యుడు, రాష్ట్ర అటవీ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య, అశ్వారావుపేట మఢీ శాసన సభ్యుడు తాటి వెంకటేశ్వర్లు అమ్మవారిని దర్శించుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగాఅమ్మవారి కళా వేదిక వద్ద 3 వ తేదీ సోమవారం రాత్రి హైదరాబాదు కళాకారులచే " బాబీ ఈ వెంట్స్" అనే కార్యక్రమం నిర్వహించారు. 4వ తేదీ మంగళవారం రాత్రి హైదరాబాదు సురభి డ్రామా థియేటర్ వారిచే మాయా బజార్ నాటకం ప్రదర్శన జరిగింది. 5వ తేదీ రాత్రి భీమవరం వారిచే మోహన్ ఆర్కెస్ట్రా మ్యూజికల్ నైట్, 6 వ తేదీన తణుకు వారిచే స్వప్న ఆర్ట్స్ సినీ డూప్ హంగామా, 7వ తేదీన తాడేపల్లి గూడెం వారిచే గుడ్విల్ ఆర్కెస్ట్రా సినిమా మ్యూజికల్ నైట్ కార్యక్రమాలు నిర్వహించారు.

## సంఘసంస్కర్త రఘుపతి వెంకటరత్నం నాయుడు పుట్టిన పుణ్యభూమి మచిలీపట్నం





**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** సంఘసంస్కర్త రఘుపతి వెంకటరత్నం నాయుడు పుట్టిన పుణ్యభూమి మచిలీపట్నం అని ఆప్త ఫౌండర్ ప్రెసిడెంట్ ఎన్ఆర్ఐ సమ్మెట ప్రసాద్ అన్నారు.. అమెరికాలోని భారతీయులకు అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ ఆప్త అండగా ఉంటుందని ఆప్త వ్యవస్థాపక అధ్యక్షులు సమ్మెట ప్రసాద్ పేర్కొన్నారు. మిత్ర బృందంతో కలసి మచిలీపట్నం విచ్చేసిన సందర్భంగా శనివారం స్థానిక జిల్లా కోర్ట్ సెంటర్లో బ్రహ్మశ్రీ రఘుపతి వెంకటరత్నం నాయుడు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం సమ్మెట ప్రసాద్ మాట్లాడుతూ కొంతమంది అక్రమ వలసదారులను ట్రంప్ ప్రభుత్వం పంపుతుందని భారతీయులు భయపడవలసిన అవసరం లేదని ఆయన అన్నారు. మచిలీపట్నం వంటి పుణ్యభూమిలో విగ్రహం ఏర్పాటు చేసే అవకాశం ఆప్తాకు రావటం అదృష్టమని అన్నారు. రాబోయే రోజులలో భారతదేశం యువత స్వదేశంలో సంపదను ఉద్యోగాలను పెంచే దిశలో ముందుకు వెళ్లాలని ఆయన అన్నారు. ఢిల్లీ ఆంధ్రా అసోసియేషన్ ఉపాధ్యక్షులు, కాపు ఆర్గనైజేషన్ ఐకాన్ నిర్వాహకులు,రైల్వే శాఖ ఉన్నతాధికారి మెండు చక్రపాణి మాట్లాడుతూ కాపులంతా ఐక్యతగా ఉన్నారని, 4 కోట్లపైన ఉన్న కాపులు పాత్ర కీలకం కానున్నారన్నారు.'ఐకాన్ ' మహాబలిజ యువత అభ్యున్నతికి విశేష కృషి చేస్తుందన్నారు. వ్యాపార రంగంలో ఆసక్తి ఉన్నవారికి చేయూతనిస్తోందన్నారు. విదేశాలలో స్థిరపరపడిన వారికి సైతం అండగా నిలుస్తుంది అన్నారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జస్టిస్ కీర్తిశేషులు అంబటి లక్ష్మణ కుమారుడు డాక్టర్ అంబటి పాపారావు మాట్లాడుతూ నేటి యువత భారత దేశ ప్రగతి కోసం కృషి చేయాలని స్వార్థ చింతన విడనాడాలని అన్నారు. నైతిక విలువలు పతనం అవుతున్న ఈ రోజులలో మన సంస్కృతి సాంప్రదాయాన్ని రాబోయే తరాలకు అందించవలసిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు సోడిశెట్టి బాలాజీ రావు లంకి శెట్టి బాలాజీ మండల దుర్గాప్రసాద్ మాదివాడ వెంకట నరసింహారావు హిందూ కాలేజీ విశ్రాంత అధ్యాపకులు సవరం వెంకటేశ్వరరావు మహిత పత్రిక ఎడిటర్ బడే ప్రభాకర్, బడే జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించండి - రక్షణ పొందండి : ఆర్టీవో పద్మావతి






**నందిగామ, ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్:** జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సంధర్భంగా శనివారం ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయము, నందిగామలో హెల్మెట్ ధరించి, గాంధీ సెంటర్ మీదుగా అనాసాగరం వరకు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించామని, హెల్మెట్ ధరించి మోటార్ సైకిల్ నడపడము వలన కలిగే లాభాల గురించి, వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ట్రాఫిక్ రూల్స్‌కు అనుగుణంగా వాహనాలు నడపాలని ఆర్టీవో యం.పద్మావతి తెలిపారు. మోటార్ వాహన తనిఖీ అధికారి యం. పూర్ణిమ మాట్లాడుతూ ఆర్టీవో ఆఫీసు, చందర్లపాడు ఆటో స్టాండ్‌లో ఆటో డ్రైవరు లకు అవగాహన సదస్సు నిర్వహించామని, ఆటో డ్రైవర్లు క్రమశిక్షణతో వాహనాలు నడపాలని, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకూడదని, ఓవర్ స్పీడ్‌గా వాహనమును నడపకూడదని, డ్రైవరులు యూనీఫార్మ్‌లో ఉండవలెను అని, వాహనములకు సంబందించిన పత్రాలు ఫోర్స్ లో ఉంచుకొనవలెను అని, మద్యం సేవించి వాహనములు నడపకూడదని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నందిగామ ప్రాంతీయ రవాణా శాఖాధికారి యం.పద్మావతి, మోటార్ వాహన తనిఖీ అధికారి యం. పూర్ణిమ, మోటార్ వాహన డీలర్లు, గౌస్ డ్రైవింగ్ స్కూల్ ట్రైనీస్, అన్నపూర్ణ డ్రైవింగ్ స్కూల్ ట్రైనీస్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎప్టీయూ ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం



**కంచికచర్ల ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్ :** ఎప్టీయూ యూనియన్ బలోపేతంపై కీసర,గండేపల్లి, పెండ్యాల,వేములపల్లి గ్రామాలకు సంబంధించి శనివారం గండేపల్లి గ్రామంలో యూనియన్ అధ్యక్షులు పల్లె రాయప్ప అధ్యక్షతన అత్యవసర సమావేశం జరిగింది.ఈ సమావేశంలో యూనియన్ నిర్మాణం, జిల్లా సభ్యత్వాలు, కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలు,సంక్షేమ బోర్డు అమలు తదితర విషయాలపై చర్చించారు. ఈ సమావేశానికి ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్టీఆర్ జిల్లా భవన నిర్మాణ కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్షులు జి. హరి కృష్ణారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు జీనేపల్లీ స్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాల కాలం భవన నిర్మాణ కార్మికుల జీవితాలలో మాయని మచ్చగా మిగిలింది అన్నారు. గడిచిన ఐదున్నర సంవత్సరాలుగా ఇసుక సక్రమంగా అందక పనులు లేక దానికి తోడు కరోనా మహమ్మారి భవన నిర్మాణ కార్మికుల జీవితాలను చిన్న బిన్నం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. వీటన్నిటిని అధిగమించి ముందుకొస్తే భవన నిర్మాణ కార్మికులకు జీవనోపాధి కరువైందన్నారు. భవన నిర్మాణ కార్మికులకు జీవనోపాధి కల్పించాలని ఇసుకను సక్రమమైన పద్ధతులలో ప్రభుత్వం నిర్ణయించిన ధరకే అందించాలని వారు కోరారు. దీనికి ప్రస్తుత అధికార పార్టీ ఇసుకను ఉచితంగా సరఫరా చేస్తామని ప్రకటించిందని అన్నారు. కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కి వినతి పత్రం ఇచ్చిన సందర్భంగా సంక్షేమ బోర్డు అమలు చేస్తామని పెండింగ్ క్లైమ్ అన్నీ కార్మికుల ఎకౌంట్లో వేసే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. దీంతో భవననిర్మాణ కార్మికుల ఆశలు చిగురించాయి అని రాబోయే ఆరు నెలల్లో మరలా భవన నిర్మాణ రంగం పూర్వవైభవం వచ్చే వాతావరణం కనబడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. యూనియన్లను బలోపేతం చేసుకోవాలని మన ఐక్యతను సభ్యత్వాలు రూపంలో చూపి సభ్యత్వాలను పెంచుకొంటు మన యూనియన్ ఐక్యతను మనమే కాపాడుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో గండేపల్లి గ్రామంలో యూనియన్ ఉపాధ్యక్షులు కాకుమాను రామారావు,కాంతారావు, భవన నిర్మాణ కార్మికులు కాటయ్య, సురేష్, నాగరాజు,ఐ సైదా, సామిదాసు, నాగేశ్వరావు, సురేష్, రాము,హరి తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ అపోలో విద్యాసంస్థలలో ఘనంగా స్పోర్ట్స్ డే మాతృ వందనం






**నందిగామ, ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్:** పట్టణంలోని కాకతీయ అపోలో విద్యాసంస్థలలో శనివారం స్పోర్ట్స్ మీట్ మాతృ వందన కార్యక్రమాలు ఎంతో అట్టహాసంగా నిర్వహించారు. వివిధ రకాల ఆటలు పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం తో పాటు చిన్నారుల డాన్స్ ప్రోగ్రామ్స్ అందరిని ఆకట్టుకున్నాయి.ఈ సభలో ముఖ్యఅతిథిగా అన్నవరపు బ్రహ్మయ్య సీనియర్ జర్నలిస్ట్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని, తల్లిదండ్రుల పట్ల పెద్దల పట్ల,ఉపాధ్యాయుల పట్ల, భక్తిశ్రద్ధలతో మెలగాలని కాంక్షించారు.కాపా రాఘవేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ పిల్లలు చిన్నప్పటి నుంచే పెద్దలను ఎలా గౌరవించాలో తల్లిదండ్రులు నేర్పాలని సూచించారు. మధ్యాహ్నం అమ్మకు వందనం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డాక్టర్ జి.అనిత,అసోసియేట్ ప్రొఫెసర్, జర్నలిస్ట్ మాట్లాడుతూ పిల్లలు అడిగిన కోర్కెలలో వారి అవసరానికి ఉపయోగపడే వాటినే నెరవేర్చాలని, తను హాజరైన వందలాది మీటింగులలో, తాతయ్య, నానమ్మ లకు పోస్ట్ కార్డులు వ్రాయించటం ఎక్కడా వినలేదు అన్నారు. స్పోర్ట్స్ డే రోజు తాత, నానమ్మలను పిలిపించి వారితో, వారి మనవళ్లు, మనవరాళ్లకు బహుమతులు ఇప్పించటం చాలా మంచి కార్యక్రమం అన్నారు. అమ్మకు వందనం కార్యక్రమంలో వందల మంది మాతృమూర్తులు హాజరవటం నేను మొదటిసారిగా చూస్తున్నానని, పిల్లలకు, తల్లులు రోల్ మోడల్ గా ఉండాలని ఆశించారు.నందిగామ మున్సిపల్ ఛైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి మాట్లాడుతూ అమ్మబడే మొదటి బడి "అని తెలియజేశారు. విద్యాసంస్థల ఛైర్మన్ రవీంద్రనాథ్ మాట్లాడుతూ, పిల్లలో ఉమ్మడి కుటుంబాల యొక్క ఆవశ్యకత, తల్లిదండ్రుల పట్ల పిల్లలు, ఎలా ప్రవర్తించాలో తెలియజేశారు.పిల్లలను ఎప్పటికప్పుడు వాళ్ల నడుస్తున్న విధానం అవగాహన చేసుకుని, జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.కాపా భారతి మాట్లాడుతూ పిల్లల కొరకు అమ్మ పడే కష్టాలు, వాటిని దృష్టిలో ఉంచుకొని బాధ్యతగా మెల గాలని ఆశించారు. కాకతీయ ఎక్సలెన్స్ స్కూల్, డైరెక్టర్ కార్తికేయ మాట్లాడుతూ, తల్లిదండ్రులు పిల్లల విద్యాభివృద్ధి కొరకు కేవలం టీచర్లపైనే కాకుండా, తల్లిదండ్రుల ప్రోత్సాహం కూడా ఉంటేనే మేము ఏదైనా సాధించగలమని తెలియజేశారు.గత సంవత్సరం 10వ తరగతిలో నూటికి 600 మార్కులకు గాను 590 మార్కులు సాధించిన కామా స్వప్నిక, సంద్ర శరణ్యలక్ష్మి, కోమటి హర్షిత్ లకు బంగారు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సత్యన్నారాయణస్వామి సన్నిధిలో 275 సామూహిక వ్రతాలు





**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** రెండో అన్నవరంగా ప్రసిద్ది గాంచిన గుడ్లవల్లేరు శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం 275కు పైగా సామూహిక సత్యనారాయణ స్వామి వారి వ్రతాలు శనివారం జరిగాయి. వేకువజామునే స్వామివారికి వేద పండితులు వేద మంత్రోచ్చరణ నడుమ విశేషాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ రకాల పుష్పాలంకరణతో భక్తులకు స్వామి వారు దర్శనమిచ్చారు. అనంతరం భలే నాగరాజు, కల్పన దంపతు ఉభయదాతలుగా ప్రత్యేక పూజలు, వ్రతం జరిపారు. సాయంత్రం పుష్పాలంకరణ ఉభయదాతలుగా కోలా రాధాకృష్ణ, అంజనాదేవి దంపతు ఉభయదాతలుగా పూజలు జరిపారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. ఆలయ ప్రాంగణంలో హోమాల్ని వేద పండితులు చేపట్టారు. భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు జరు పగా వేదపండితులు ఆశీర్వచనాలు పలికారు. గ్రామ పెద్దలు మండల టిడిపి అధ్యక్షులు కొసరాజు బాపయ్య చౌదరి, మాజీ ఎఎంసి ఛైర్మన్ వల్లభనేని వెంకట్రావు, సంతకమిటీ అధ్యక్ష, కార్యదర్శులు వల్లభనేని వెంకట సుబ్బారావు, ఈడ్పుగంటి ఉమామహేశ్వరరావు, మాజీ సర్పంచ్ చాపరాల బాలాజీ, టిడిపి నాయకులు జంగం మోహనరావు, రామ్మోహనరావు తదితరులు పాల్గొని, పూజలు జరిపి, బ్రహ్మోత్సవ ఏర్పాట్లు పర్యవేక్షించారు. పాలకవర్గం ఛైర్మన్ కొప్పురావూరి రవీంద్ర, సభ్యులు మురాల నరేష్, భలే కల్పన, కోడే శారద, కాగితం హరికృష్ణ, చిలంకుర్తి వెంకటేశ్వరరావు లు వ్రత ఏర్పాట్లు పర్యవేక్షణ చేసి, భక్తులకు అసౌకర్యం కలుగకుండా చూసారు. వ్రతములు ఆచరించిన భక్తులకు వైష్ణవి కేటరర్స్ సంగెడ్డ నారాయణ, దేవస్థానం భక్త సమాజంలచే భోజన వితరణ, కీ.శే.గుడివాడ వీరరాఘవయ్య, నాగరత్నమ్మ దంపతుల జ్ఞా పకార్థం ప్రసాద వినియోగం, వెంకట సత్యనారాయణ డైరీ పార్లర్, కొల్లిపర రామనరశింహారావు, అనూరాధ దంపతులు వ్రతములకు ఆవు పాలు, విఘ్నే శ్వర యూత్ వాటర్ ప్యాకెట్లు, మండల బ్రాహ్మణ సంఘం పురోహితులకు అల్పాహారం, ముత్తూట్ ఫిన్ కార్ప్ మజ్జిగ ప్యాకెట్లు భక్తులకు పంపిణీ చేసారు.

## గీత కులాల షాపుకు 27 దరఖాస్తులు



**కంచికచర్ల ఫిబ్రవరి 8 మేజర్ న్యూస్ :** స్థానిక ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వీరులపాడు మండలంలో గీత కులాలకు సంబంధించిన మద్యం షాపునకు 27 దరఖాస్తులు వచ్చినట్లు ప్రొహిబిషన్ ఎక్సైజ్ సీఐ అశ్రపున్నిసా బేగం శనివారం తెలియజేశారు. ఈనెల 10 వ తేదీన గొల్లపూడి బీసీ భవన్లో ఉదయం 9 గంటలకు డ్రా తీయనున్నట్లు తెలిపారు.

## వైభవంగా వీరబ్రహ్మేంద్ర స్వామి వారి గ్రామోత్సవం



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** చల్లపల్లి గ్రామంలో విజయవాడ రోడ్ లో వేంచేసి ఉన్న విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి వార్షిక కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారి గ్రామోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. కళ్యాణం పూర్తి చేసుకున్న ఉత్సవ విగ్రహమూర్తులకు గ్రామంలో గ్రామోత్సవం నిర్వహించగా మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున హారతులు, టెంకాయలు సమర్పించి స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. చల్లపల్లి మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు దిగ్విజయంగా జరిగిన కళ్యాణ ఉత్సవాలు శనివారంతో ముగిశాయి. సంఘ అధ్యక్ష కార్యదర్శులు శామీరుపేట సాయిబాబు, నడకుదురు లీలాబ్రహ్మేంద్ర, కోశాధికారి కేశనకుర్తి శరత్ బాబు, అడ్డాడ ప్రసాద్ బాబు, వెంకటేశ్వరరావు, డోలా శ్రీనివాసరావు, అయ్యంకి నాగబ్రహ్మాచారి, సుబ్బయ్య, నాగరాజు తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## విజయనగరంకు సూఫీ తీర్థయాత్ర



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** విజయనగరంలో వేంచేసి ఉన్న బాబా ఖాదర్షా ఖాదర్ ఔలియా వారి 66వ ఉరుసు మహా సూఫీ తీర్థ యాత్ర కు జంపని నుండి విజయనగరం షరీఫ్ కు సజ్జద అల్ ఖాదరియా అతా మొహమ్మద్ నిజాముద్దీన్ నిజామీ షాతాజ్ ఖాదరి వారి ఆధ్వర్యంలో భక్తులు బయలుదేరి వెళ్లారు. తీర్థయాత్రకు వెళ్లే ముందు మండలంలోని చీమలపాడు గ్రామంలో వేంచేసి ఉన్న సూఫీ మహమ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరి బాబా వారి దర్గాను నిజాం బాబా సందర్శించి చాదర్, పూలు, గంధం సమర్పించి బాబా దివ్య సమాధి వద్ద ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఈ సందర్భంగా నిజాం బాబా మాట్లాడుతూ సూఫీ మొహమ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరి బాబా వారి దివ్య ఆశీస్సులతో జంపని గ్రామంలో ఏ ఏ బి ఎస్ టి ఏ దర్బార్లో అన్నదానం తో పాటు పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. విజయనగరంలో జరిగే మూడు రోజుల ఉరుసు మహోత్సవంలో పాల్గొని అత్యంత వైభవంగా నిర్వహించి వేలాదిమందికి అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జంపని గ్రామం నుండి రెండు బస్సులు, వాహనాల్లో భక్తులు బయలుదేరి వెళ్లారు.

## బీజేపీ గెలుపుపై నాయకుల ఆనందోత్సవాలు



**బంటుమిల్లి మేజర్ న్యూస్:** ఢిల్లీ గడ్డమీద బిజెపి పార్టీ విజయకేతనం ఎగరేసి అధికారం చేపట్టుతున్న శుభ సందర్భంగా శనివారం బంటుమిల్లి మండల బిజెపి శ్రేణులుఆనందోత్సవాలు చేశారు. బంటుమిల్లి మండల అధ్యక్షులు అయిన జల్లూరి కిరణ్ గుప్త ఆధ్వర్యంలో టపాసులు కాల్చి మిఠాయిలు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో అమిత్ షా సారథ్యంలో బిజెపి పార్టీ దేశమంతా అన్ని రాష్ట్రాలలో పరిపలించాలని ప్రజలంతా కోరుకొంటున్నారని ఈ విజయం ద్వారా అర్థం అవుతోంది అని తెలిపారు. బిజెపి విజయకేతనం ఎగరేసి అధికారం చేపట్టుతుందన్నారు.

# నాలుగవ తరగతి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

**ఉద్యోగ ఖాళీల భర్తీ పదోన్నతల అంశం ప్రభుత్వానికి తీసుకు వస్తాం**

**ఏపీ ఎన్జీజీఓ నేతలు కె.వి. శివారెడ్డి, ఎ. విద్యాసాగర్**



**విజయవాడ మేజర్ న్యూస్ :** ఏడున్నర దశాబ్దాల క్రితం ప్రారంభమైన ఏపీ ఎన్జీజీఓ సంఘంలో నాలుగవ తరగతి ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమని సంఘానికి నాలుగో స్తంభం మైన నాల్గోతరగతి ఉద్యగుల సంక్షేమం ధ్యేయంగా అడుగులు ముందుకు వేస్తామని ఎన్జీజీఓ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.వి. శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎ. విద్యాసాగర్ లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం కార్యవర్గ సమావేశం శనివారం గాంధీనగర్ లోని ఎన్జీజీఓ హోమ్ లో జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు శివారెడ్డి మాట్లాడుతూ నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం ప్రారంభ కాలం నుంచి ఎన్జిజీవో సంఘానికి మద్దతుగా ఎన్నో ఆందోళన కార్యక్రమాలలో ఉద్యోగులు నిస్వార్ధంగా పాలుపంచుకున్నారని కొనియాడారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తర్వాత ఉద్యోగుల సమస్యలు దశలవారీగా పరిష్కారంఅవుతాయనే నమ్మకం ఏర్పడిందన్నారు. ఇటీవల ప్రభుత్వ పెద్దలను తరచుగా కలుస్తున్న సందర్భాలలో వారు కూడా ఆర్థిక, ఆర్థికేతర సమస్యలను వీలైనంత సత్వరమే పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని, గత ప్రభుత్వ పాలనలో జరిగిన ఆర్థిక నష్టాలను అధిగమించేందుకు తీసుకుంటున్న చర్యలను కూడా వివరించారన్నారు. గత ఐదేళ్లుగా ఉద్యోగులకు నిలిచిపోయిన ఆర్థిక ప్రయోజనాలను ఒకేసారి చెల్లించమని ప్రభుత్వాన్ని కోరడం కూడా సమంజసం కాదనే ఉద్దేశంతో ప్రభుత్వానికి కొంత సమయం ఇస్తున్నామని వివరించారు. సంక్రాంతి పండుగ సమయంలో 1820 కోట్లకు పైబడి పోలీసులకు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన కొన్ని బకాయిలను ప్రభుత్వం విడుదల చేసిందని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో ఉద్యోగులకు రావలసిన బకాయిలలో మరింత భారీ మొత్తాలు విడుదల చేసేలా రాష్ట్ర నాయకత్వం ప్రయత్నాలు చేస్తోందన్నారు.

సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ. విద్యాసాగర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంలో నాలుగవ తరగతి ఉద్యోగులు నిజానికి ప్రభుత్వంలో కీలకపాత్ర పోషిస్తున్నారని చెప్పారు. ఏ కార్యాలయంలో నైనా సరే నాలుగో తరగతి ఉద్యోగులు లేకపోతే ఆ కార్యాలయంలో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పాలనలో ఇంతటి కీలకపాత్ర పోషిస్తున్న నాలుగవ తరగతి ఉద్యోగ స్థానాలు రాష్ట్రంలో 10,000 పైగా ఖాళీల గా ఉన్నాయని వాటిని భర్తీ చేయడం, ఇదే క్రమంలో ఏళ్ల తరబడి నాల్గవ తరగతి ఉద్యోగులుగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఎంతోమంది పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్నారని, ఇటువంటి సమస్యలపై ఏపీ ఎన్జీజీఓ సంఘం ప్రభుత్వ పెద్దలను కలిసి డిమాండ్ చేస్తూనే ఉన్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వ ఉద్యోగులకు హక్కుగా రావలసిన ప్రతి అంశాన్ని రాష్ట్ర సంఘం నిరంతరం ప్రభుత్వానికి తమ ఆవేదనను వివిధ రూపాల్లో తెలియజేసేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు.

నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎన్. చంద్రశేఖర్ మాట్లాడుతూ నాలుగవ తరగతి ఉద్యోగుల సమస్యలపై ఏపీ ఎన్జీజీఓ ఎంతో ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. ఇందుకు కృతజ్ఞతాపూర్వకంగా ఏపీ ఎన్జీజీఓ అధ్యక్ష, కార్యదర్శులను ఆత్మీయంగా సత్కరించుకున్నామ న్నారు. నాలుగవ తరగతి ఉద్యోగులుగా తమ ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర నాయకత్వానికి ఎప్పటికప్పుడు తెలియచేస్తున్నామన్నారు. నాలుగవ తరగతి ఉద్యోగ సంఘాలు జిల్లాలలో పటిష్టంగా ఉండేలా ఆయా జిల్లాల బాధ్యులు చర్యలు తీసుకోవాలన్నారు. సంఘం బలంగా ఉంటేనే అవసరమైన సమయాలలో ప్రభుత్వానికి మన బలం తెలియజేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. భవిష్యత్తులో నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘాన్ని మరింత బలీయమైన శక్తిగా నిలబెట్టేందుకు నాలుగవ తరగతి ఉద్యోగులందరూ ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.

సమావేశంలో నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు జి. నాగేశ్వరరావు, సహాధ్యక్షులు వి. ఎస్. సాయిరాం, ప్రధాన కార్యదర్శి కె. ఎస్. నారాయణ, కార్యదర్శి ఎన్. ఎల్లయ్య, జి. శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు పి. శంకరరావు, కె. శ్రీనివాసరావు, బి. కాటమయ్య, కోశాధికారి యం. మాణిక్యాలరావు, కార్య నిర్వహణ అధికారి జి. గౌరి నాయుడు, విజయవాడ నగర అధ్యక్షులు సివిఆర్ ప్రసాద్, ఎన్టీఆర్ జిల్లా సహాధ్యక్షులు రమేష్ తదితరులతో పాటు రాష్ట్రంలో వివిధ జిల్లాల నుంచి నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విస్తృత జనజాగృతితో నవోదయానికి కృషిచేద్దాం..



**ఎ.కొండూరు కిడ్నీ వ్యాధి ప్రభావిత ప్రాంతాల్లో పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి**

**సమన్వయ శాఖల అధికారులతో ప్రత్యేక బృందం ఏర్పాటు చేయండి**

**ప్రచార సామగ్రితోపాటు డిజిటల్ మెటీరియల్‌నూ రూపొందించాలి**

**నెఫ్రాలజిస్టు, డయాలసిస్ సేవలు నిరాటంకంగా కొనసాగాలి**

**సీకేడీ నివారణ, నియంత్రణ సమన్వయ సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్ :** ఎ.కొండూరు కిడ్నీ వ్యాధుల ప్రభావిత ప్రాంతాల్లో వైద్య ఆరోగ్యశాఖ.. వివిధ శాఖల సమన్వయంతో విస్తృత జనజాగృతి కార్యక్రమాలు నిర్వహించాలని, కార్యక్రమాల నిర్వహణ, పర్యవేక్షణకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన ఎ.కొండూరు కిడ్నీ వ్యాధి ప్రభావిత ప్రాంతాల్లో నివారణ, నియంత్రణ పరంగా భవిష్యత్తు కార్యాచరణపై సమన్వయ సమావేశం జరిగింది. క్రానిక్ కిడ్నీ డిసీజ్ (సీకేడీ) కేసులపై ఈ ఏడాది జనవరి 18న జీజీహెచ్‌లో స్పెషలిస్టు వైద్యులతో పాటు గ్రామీణ నీటి సరఫరా, డా. ఎన్‌టీఆర్ వైద్య సేవ, వ్యవసాయం, డ్రగ్ కంట్రోల్, ఎక్సైజ్, కాలుష్య నియంత్రణ తదితర శాఖల అధికారులతో జరిగిన సమావేశంలో చర్చించిన అంశాలు, వచ్చిన సూచనలపై తాజా సమావేశంలో చర్చించి, ఇకపై చేయాల్సిన పనులపై మార్గనిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీల్చే గాలిలో యురేనియం, కాడ్మియం, ఆర్సినిక్ తదితర ఆనవాళ్లు ఏమైనా ఉన్నాయా? అనేదాన్ని నిర్ధారించేందుకు 20 రోజుల్లోగా పరీక్షలు నిర్వహించాలని కాలుష్య నియంత్రణ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖ ద్వారా నెఫ్రో టాక్సిక్ మెటల్‌కు సంబంధించి సాయిల్ పరీక్షలు నిర్వహిం చాలన్నారు. ఇప్పటికే గ్రామీణ నీటి సరఫరా శాఖ ఒకవైపు సురక్షిత తాగునీటిని అందిస్తూనే మరోవైపు భూగర్భ జలాల నమూనాలను భార, హానికర మూలకాలపై ఐసీఎంఆర్, ఏఎన్‌జీఆర్‌యూ ల్యాబ్స్‌లో నిర్వహించిన పరీక్షల ఫలితాలు సాధారణంగా ఉన్నందున ఇళ్ల ఆవరణల్లోని నీటి వనరుల నమూనాలను కూడా పరీక్షించాలని సూచించారు. ఒకవైపు శాస్త్రీయ శోధనలు నిర్వహిస్తూనే ఈలోపు 3,600 గృహాలున్న 15 తండాలతో పాటు తండాయేతర ప్రాంతాల్లోనూ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఎక్సైజ్ శాఖ ఇప్పటికే నవోదయం ద్వారా వివిధ కార్యక్రమాలు చేపడుతోందని.. వీటిని విస్తరించాల్సిన అవసరముందన్నారు. కాపుసారాకు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వేయడం, విచ్చలవిడిగా పెయిన్ కిల్లర్స్, యాంటీ బయాటిక్స్ వంటివి వాడకుండా చూడటం తదితరాలపై ప్రచార సామగ్రిని, డిజిటల్ కంటెంట్‌నూ రూపొందించాలని ఆదేశించారు. వినూత్నంగా కళాజాత ప్రదర్శనలు ఏర్పాటుచేయాలన్నారు. అదేవిధంగా నెఫ్రాలజిస్టు, డయాలసిస్ సేవలు నిరాంటకంగా షెడ్యూల్ ప్రకారం కొనసాగేలా చూడాలని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు. సమావేశంలో డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, డీసీహెచ్‌ఎస్ డా. బీసీకే నాయక్, అసోసియేట్ ప్రొఫెసర్ కె.శ్రీనివాస్, జీజీహెచ్ నెఫ్రాలజీ విభాగాధిపతి సీహెచ్ నాగేశ్వరరావు, డా. ఎన్‌టీఆర్ వైద్య సేవ సమన్వయకర్త డా. జె.సుమన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ విద్యాసాగర్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ పి.శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.





## పుట్టినరోజు వేడకలను వృద్ధుల మధ్య నిర్వహించడం అభినందనీయం

**గుడివాడ, మేజర్ న్యూస్:** పుట్టినరోజు వేడకలను ఆడంబరంగా నిర్వహించడం కంటే వృద్ధుల మధ్య జరుపుకోవడం మంచిపరిణామమని బీజేపీ పట్టణాధ్యక్షుడు మాచర్ల రామకృష్ణ(ఆర్ కె) అన్నారు. చిన్నారి లిషిత పుట్టిన రోజును ఆమె తల్లిదండ్రులు మందపాడులోని వృద్ధుల ఆశ్రమంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులకు ఫ్రూట్స్, దుప్పట్లు అందజేశారు. బీజేపీ పట్టణాధ్యక్షుడు ఆర్కే మాట్లా డుతూ చిన్ననాటి నుంచి పిల్లలకు చదువుతో పాటు సమాజానికి ఉపయోగపడే విధంగా సేవాగుణం నేర్పించడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో లంక రాంబాబు, లిషిత కుటుంబ సభ్యులు, ఆర్కే వారియర్స్ పాల్గొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999